సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 హై. రిలే: 6.00 అం. వా. 6.05 ప్రాం. వా: 6.15 వార్తా బ్రహ్మం: 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 ఎంట సీసులు 7.00 తె. వా. 7.15 వెలుగు బాట: 7.30 తదరంగం: 7.45 హై దాదాపు రిలే: 8.30 న్యూస్ రీల్: 8.40 చిత్ర తరంగిణి: 8.50 ఈ రోజు పార్లమెంటు: 9.00 అం వా 9.15 ఢిల్లీ నుండి రిలే. 9.30 అఖిల భారత యువక కార్యక్రమం. తెలుగు: 10.00 "ఎవ్వరిదీ పుణ్య" సంగీత రూపకమునుండి పాటలు: 10.30 అం. వా. 10.35 హిం.వా: 10.40 వాతావరణ సూచన, జన గణ మన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై)

సా॥ 5.30 నుండి రా॥ 10 40 వర

హైద్రాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 హిందూస్థాన్ మొహమ్మద్ - కాష్ఠాతరంగ్: 2.10 ఉ. వా: 2.20 మరాటీ పాటలు. 2.30 ఎమ్మా గోఖలే: 2.50 లలిత సంగీతం - ఉర్దూ: 3.00 సమాప్తి.

సాయంత్రం: 5.00 హిందీ ప్రసంగం: 5.10 చిత్ర పిక్ నే: 5.45 సంగీత వాణి. 6.0 సుబద్ధ సంగీత్: 6.15 ఉ. వా: 6.30 ఉర్దూ కార్యక్రమం 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, సుంగగానము: 6.40 అం. వా: 6.45 సంగీత సుధామృతం: 7.00 తె. వా: 7.15 సంగీత సుధారి: 7.30 రాగం. తానం. పల్లవి: 8.00 అం. వా: 8.15 ప్రసారం సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ శెయిదిగళ్: 1.00 అంశ్రం, 12.30 అం. వా 1.40 హిం.వా: 1.50 తె. వా: 2.00 మహిళా మండలి: 2.30 ప్రసారం సమాప్తి.

సాయంత్రం 5.30 నుండి 6.45 వరకు
60.98 మీటర్లపై మాత్రమే

సాయంత్రం. 5.30 అంశ్రం. 6.00 అం. వా: 6.15 ప్రాంతీయ శెయిదిగళ్: 6.15 విరామ సంగీం 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు. కార్యక్రమ వివరణ: 6.45 ఎ. బార టి. ఎస్. వరదాచారి: 7.00 తె వా: 7.15 వాద్య సంగీతం. 7.30 క్రికెట్ సమీక్ష: 8.00 అంశ్రం: 8.15 అంశ్రం: 8.30 న్యూస్ రీల్ 8.45 విరామ సంగీతం: 9.00 ఈ రోజు పార్లమెంటు. 9.00 అం వా 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 అఖిల భారత యువకం - తెలుగు: 10 00 వాద్యసంగీతం: 10.30 అం. వా. 10.35 క్రికెట్ సమీక్ష: 10.40 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మైసూర్ లేఖ

భూమి శిస్తు హెచ్చింపుపై రైతుల తీవ్ర ప్రతిఘటన; అనేకచోట్ల శిస్తు నిరాకరణ

గతంలో చెల్లించేభూమి శిస్తును రెండు నుండి ఐదు రెట్లు పెంచడంలో మైసూర్ రాష్ట్రంలోని గుల్బర్గా, బీదర్ రాష్ట్రాలలో రైతులు భూమిశిస్తు చెల్లించడానికి నిరాకరిస్తున్నారు. ఈ సంవత్సరం 25 శాతం కంటె మించి భూమిశిస్తు వసూలు జరగలేదు. విపరీతంగా పెంచిన యీ భూమిశిస్తును చెల్లించలేక రైతులు మిక్కిలిగా బాధపడుతున్నారు.

గత సంవత్సరం 48 ఎకరాల భూమికి గాను, 45-50 రూపాయలు చెల్లించాలనీ, యీ సంవత్సరం మొత్తం 250 రూపాయలు చెల్లించాలని అధికారులు హుకుం జారీ చేశారని గుల్బర్గాజిల్లా తెహసీల్ తాలూకాకు చెందిన ఒక రైతు చెప్పాడు. ఈ 250 రూపాయలూ అదిగో నెప్పు. భూమిశిస్తుపై సర్చార్జీ లోకల్‌ఫండ్ టాక్స్ తదితరములన్నాయి

అతని భూమి. పెట్టుబడి వస్త్రం ఎకరానికి యిరవై నాలుగు అవుతుందనీ ఆయన చెప్పాడు వస్త్రం తప్పక ఎక్కువగా చెప్పలేదనిగూడా ఆ రైతు తెలియచేశాడు.

కొత్త భూమిశిస్తును నిర్ణయించే టప్పుడు ఏకపక్షంగా భూమి వుండుచున్న సమస్యను ప్రభుత్వం గమనించలేదని చెప్పాడు.

అందువల్ల అధికసంఖ్యాక రైతులు యిబ్బందులు పాలయ్యారని తెలిపాడు. పరిణామంగా పెంచిన భూమిశిస్తును నిరాకరించి తప్పనిసరి లేదనిగూడా ఆయన తెలిపాడు బీదర్ జిల్లాలో గూడా యిదే పరిస్థితి దోర్చడింది. రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో రైతులను నానా హింసలు పెడుతున్నట్లు తెలుస్తున్నది.

భూమిశిస్తు వసూలు రద్దు చేయాలని అనుకొంటున్నామన్న రాష్ట్ర ప్రభుత్వం. బల ప్రయోగం ద్వారా భూమిశిస్తు వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. కొత్తగా విధించిన భూమిశిస్తు రెట్టింపు రద్దుచేయగల మని కొందరు ఎంత్రులు వివిధ ప్రతినిధి వర్గాలకు వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది. అయితే తమ వాగ్దానాలను నేరవేర్చడానికి బదులుగా, వెంటనే పెంచిన భూమిశిస్తు వసూలు చేయాలని ఆదేశాలు పంపించారు.

అన్ని రంగాలలోనూ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరి పరిణామంగా గూడా యీ నిరాకరణ పెద్దయెత్తున జరుగుతున్నదని అనేక వనరులున్నప్పటికీ యీ ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యాలను కలుగచేయడానికి ప్రభుత్వం యేమాత్రం పూనుకోలేదు

గుల్బర్గా రైతు మహాసభ ప్రతినిధులు నీటికి సంబంధించిన అనేక నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేశారు. అయితేయింతవరకు అతిగతి లేదు.

గుల్బర్గా జిల్లాలోని మెట్టప్రాంతాలలో ప్రవహించే భీమానదిపై నీటిని. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా వినియోగించాలని ప్రతిపాదించారు.

యిలా చేసినట్లయితే యీ జిల్లాలో పేల ఎకరాలు సాగులోనికి తీసుకు. ఆహార ధాన్యాల దేశకు, ప్రత్తి, తదితర వస్తువులు ఇతోధికంగా ఉత్పత్తి కాగలవు.

ఏలితంగా రైతుల ఆదాయం పెరుగుతుంది. రైతు ఆదనపు శిస్తును చెల్లించగలడు, జీవన పరిస్థితులను మెరుగపరచుకోగలడు. అయితే యీ ప్రతిపాదనలను ప్రభుత్వం ఖాతరు చేయలేదు.

ఈ ఉద్యమంలో, రైతు మహాసభతో కమ్యూనిస్టుపార్టీ ప్రముఖమైన పాత్రనునిర్వహించాయి. కొత్త భూమిశిస్తు వసూలును ఉపసంహరించాలని డిమాండ్ చేశాయి

కేర్గ తాలూకా కమ్యూనిస్టుపార్టీ కుటుంబాలు సంచిం.

పార్టీ నాయకులు, శ్రీ నివాసగూడి గోపాలరావు, కింకేర్. బాలయ్య. సాహెబ్‌గౌడలు యీ తాలూకా మొత్తం పర్యటించి అనేక బహిరంగసభలలో ప్రసంగించారు. శ్రీయుతులు వీరన్న, తిమ్మాజీ. భాస్కరరావు పొన్నునాయక్.నాయకయ్యన డివిజనల్ కమిషనర్ కార్యాలయం ముందు, రైతు మహాసభ 72 గంటల నామా హిక నిరాహార దీక్ష జరిపింది. కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి. శ్రీనివాసగూడి ట్రేడ్‌యూనియన్ నాయకులు బహిరంగసభలో ప్రసంగించారు.

డివిజనల్ కమిషనర్‌కు ఒక మెమొరాండంను సమర్పించారు.

నిర్బంధ ధాన్యసేకరణనుండి మూడు ఎకరాలకు మించని భూకమతం మినహాయించాలనీ ఉత్పత్తిదారులనుగిట్టుబాటుధరలు యిస్తూ పెద్ద పెద్ద భూకమతాల నుండి తరగతుల వారిగా ధాన్యసేకరణ ఎత్తివేయాలనీ. యీ మెమొరాండంలో డిమాండ్ చేశారు

ఆహార ఎంక్వైరీ ఎత్తివేతలలో రైతులకు వ్యవసాయ కార్మికులకు సహాయం చేయడానికి వీలుగా, వసూలు చేసిన ధాన్యంలో కొంత తహసీల్దారులో, గ్రామ గోదాములలోనూ,సంచాయితీగోదాములలోను వుండాలని డిమాండ్ చేశారు.

ఇటీవల ప్రవేశపెట్టిన అభివృద్ధిమైన, ఆదరణయుక్తంగాని అవసరమైన భూమిశిస్తు విధానాన్ని మార్పుచేసి ఆయా భూములు నారవంతమైనదా గానా లేక వాటి ఉత్పత్తి శక్తి యెంత అన్న విషయాన్ని ఆంతనాదేశిస్తు పరిగణించాలని డిమాండ్ చేశారు. భూమిశిస్తు పరిధి చేటన్నుకు వర్షం లేకపోవడం. నీటిపారుదల అవకాశాలు లేకపోవడం. ఎరువుల కొరత తదితర విషయాలు గమనించాలని డిమాండ్ చేశారు పై ప్రాతిపదికపై భూమిశిస్తు అంచనాచేసే పద్ధతి సర్వసాధారణంగా గత సంవత్సరం భూమిశిస్తు ఎంచాలు చేయాలని డిమాండ్ చేసింది.

పెంచిన భూమిశిస్తును చెల్లించకుండా రైతులు ప్రభుత్వ అన్యాయమైన చర్యకు బహిరంగతీరనన తెలియజేశారు. పోలీసుల నడుమ యంత్రప్రభుత్వం ఇంకా భూమిశిస్తు వసూలు చేయడానికి సన్నాహాలుచేస్తే ప్రతీకార చర్యలని రైతు నాయకులు హెచ్చరించారు.

2 వేల మంది జాతీ కార్మికుల నిరసన

1967 జూన్ 15 నుండి గుల్బర్గాలోని యం. యస్. కె. మిల్లు (జాతీ) మూసివేయాలని యాజమాన్యం నిర్ణయం ఎల్లు యీ మిల్లులో చెందిన 2 వేల మంది కార్మికులు తీవ్రంగా నిరసన తెలిపారు.

ఈమిల్లు మూసివేయడం వలితంగా 2వేల మంది కార్మికులకు జీవనవృత్తి పోతుంది. ఈ మిల్లుకుచెందిన సంయుక్తకార్మికసభ 26 న ఆ మిల్లుయొక్క ఒక బహిరంగసభ ఏర్పాటు చేసి మిల్లును మూసివేస్తామని జారీచేసిన నోటీసును బహిష్కరించుకోవాలని. మిల్లును సుపాదంగా కొనసాగించాలని డిమాండ్ చేసింది. మిల్లుకు సంబంధించిన వ్యవహారాలపై కూలంకషంగా విచారణ జరిపించాలని కార్మికులు డిమాండ్ చేశారు

మిల్లు మూతకు కారణమైన నష్టం. అస్తవ్యస్తయాజమాన్యంవలితంగానే సంభవించిందని, యీ యజమానులను తప్పించితే మిల్లు లాభసాటిగా నడపబడ గలదని కార్మికులు పేర్కొంటున్నారు

సభలో, అధ్యక్షులు శ్రీ కేశవరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు శ్రీనోపాలరావు ప్రసంగించారు. మిల్లు మూసివేయడానికి చేసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమం సాగించాలని కార్మికులు పిలుపునిచ్చారు. ఈ మిల్లు మేనేజ్‌మెంటు కార్మిక వ్యతిరేక వర్గకు వ్యతిరేకంగా పోరాడటానికి యీ మిల్లుకు సంబంధించిన అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడవలసిందిగా యీ సభ పిలుపునిచ్చింది.

కమ్యూనిస్టుపార్టీ పురోగమనం

గుల్బర్గా జిల్లాలోని కమ్యూనిస్టుపార్టీ తన గుణాత్మక బాధ్యతలను పూర్తిగా నిర్వహిస్తూ, అమిత ఉత్సాహంగా ముందుకు సాగిపోతున్నది. జేవర్గీ. చిత్తాపూర్ తాలూకాలలోనూ, గుల్బర్గా నగరంలోనూ, కమ్యూనిస్టుపార్టీ తన కార్యకలాపాలను నిర్వహించుకుంటూ. ప్రజా సంస్థలను, పార్టీని జిల్లాపేరంగా నిర్మిస్తున్నది. ఈ జిల్లాలోని పార్టీ సభ్యుల ప్రతినిధి వర్గ సమావేశం మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్ కరీమ్ అధ్యక్షతన మే నెల 20 న జరిగింది.

జిల్లాలో పార్టీ కలాపాలను సమీక్షించింది. రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీటి. రమణ్, ఇటీవల కలకత్తాలో జరిగిన జాతీయ సమితి నిర్ణయాలను గురించి వివరించారు.

పార్టీ సభ్యత్వం చేర్పడం, సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాలు సంతృప్తికరంగా సాగుతున్నాయని సమావేశం అభిప్రాయపడింది. పార్టీముందున్న కర్తవ్యాలను నిర్వర్తించడానికి వీలుగా జిల్లా సమితిని పునర్వ్యవస్థీకరించారు. శ్రీనివాసరావు కార్యదర్శిగా. శ్రీ అడవన్న కోశాధికారిగా. బాలయ్య, సయ్యద్ గౌడ్. శరణప్పతి భాయిరీ, భీమారావు, అబ్దుల్‌కరీమ్ సభ్యులుగా యేర్పాటుచేశారు.

రైతుసంఘ సభ్యుల సమావేశం

కిసాన్ కార్యకర్తల, పార్టీ సభ్యుల సమావేశం జేగ్‌వాడీలో గత మే 27 న జరిగింది. తాలూకాబోర్డు సభ్యుడు శ్రీ సయ్యద్‌గౌస్ అధ్యక్షత వహించారు.ప్రభుత్వ ప్రతికూల తరగతులకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించాలని నిర్ణయించింది.

8 వ తరగతి వరకూ ప్రాథమిక విద్య

మద్రాసు విద్యా మంత్రి వెల్లడి

కోయంబత్తూరు, జూన్ 5

దైనందిన జీవితంలో విద్యార్థికి తగిన పరిజ్ఞానం సంపాదించేందుకు ఎనిమిదవ తరగతి వరకూ పటిష్టవంతమైన ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మద్రాసు విద్యాశాఖామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ నిన్న ఇక్కడ పేర్కొన్నాడు.

అందుకు అనుగుణంగా వార్యాంశాలు తయారుచేయడానికి తగువుమువిద్యా నిపుణుల సలహాలను సేకరించానని శ్రీ నెడుంజెళియన్ పేర్కొన్నాడు. విద్యా విధానంలో ఎటువంటి మార్పులైనా. అన్నికోణాల నుండి అనుకూలంగా పరిశీలించి, ఎంతో జాగ్రత్తగా ఆ మార్పును తీసుకు రావలన్నారు.

సాంకేతిక ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక సంస్కృతి ప్రారంభోత్సవం చేస్తూ విద్యా మంత్రి పెద్దగా పేర్కొన్నాడు.

ప్రస్తుతం పాఠశాలల్లో కొనసాగిస్తున్న చిత్రకళని తొలగించి రద్దు చేయడానికి ప్రభుత్వం యోచిస్తుందని ఆయన తెలిపాడు.

మాతృభాష తమిళంతోపాటు ఆ పాఠశాలల్లో ఆంగ్లం కూడా బోధించబడుతుందని ఆయన తెలియజేశారు.

బెంగాల్ పట్ల కేంద్రప్రభుత్వ బాధ్యతా రాహిత్యం

ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఏమర్పు

కలకత్తా, జూన్ 4

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వ నాయకమ్మన్యులు బాధ్యతారహిత వైఖరిని అనుసరిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడు విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల డి. ఎ. పెంపు ఎలక్ట్రిక్ రాష్ట్ర ప్రభుత్వాలు ఏ తరగతుల తీసుకున్నా కేంద్రం అడ్డుకి సహకారం చేయదనీ ఉపప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ఇటీవలచేసిన ప్రకటనకు ఆయన నిరసన తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టుపార్టీ శాఖ ఏర్పరచిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నాడు.

మురార్జీదేశాయ్ వైఖరి న్యాయసమ్మతమైనది కాదన్నాడు. కేంద్రంలో కాంగ్రెసు, రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలో ఉండటమే ఈ వైఖరికి ప్రధాన కారణమన్నాడు.

తమ్మద ప్రణాళిక మొదటి సంవత్సరంలో పశ్చిమబెంగాల్‌కు రు 10 కోట్లు కేటాయించారనీ. అయితే అదికూడా రాష్ట్రానికి లభ్యం కాలేదన్నాడు.

సుందరయ్యకు ప్రమోద్ దాస్‌గుప్తా సమర్థన

బెంగాల్ రాష్ట్ర మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా ప్రసంగిస్తూ ఆహారమంత్రి డా॥ పి. సి. ఘోష్‌కు సంబంధించి మార్క్సిస్టుపార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ సుందరయ్య చేసిన ప్రసంగాన్ని సమర్థించాడు.

మంత్రివర్గం ఆహార విధానాన్ని అనుసరవలేకపోయినకారణంగా, పి. సి. ఘోష్ రాజీనామా యివ్వాలని శ్రీ సుందరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ డా॥ పి. సి. ఘోష్‌కు సంబంధించి మార్క్సిస్టుపార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ సుందరయ్య చేసిన ప్రసంగాన్ని సమర్థించాడు.

మంత్రివర్గం ఆహార విధానాన్ని అనుసరవలేకపోయినకారణంగా, పి. సి. ఘోష్ రాజీనామా యివ్వాలని శ్రీ సుందరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ డా॥ పి. సి. ఘోష్‌కు సంబంధించి మార్క్సిస్టుపార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ సుందరయ్య చేసిన ప్రసంగాన్ని సమర్థించాడు.

కేరళలో సత్యాగ్రహాలకు సన్నద్ధం

బియ్యంసరఫరా విషయంలో కేంద్రవైఖరిని నిరసిస్తూ

ఎర్నాకులం, జూన్ 3

కేరళకు బియ్యం సరఫరాపట్ల కేంద్రం పరిశీలిస్తున్న వైఖరికి నిరసనగా జూన్ 6 వ తేదీన పబ్లిక్‌రంగంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, బ్యాంకింగ్ పరిశ్రమ సిబ్బంది మూకుమ్మడి సత్యాగ్రహాలు, సభలు జరిపాలని నిర్ణయించారు.

ఎర్నాకులం - కొచ్చిన్ ప్రాంతంలోని కార్మికుల సమన్వయ కమిటీ నిన్న ఈ నిర్ణయాన్ని గైకొన్నది. 301 మంది వాలంటీర్లు 3 దినాలు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట, డెప్యూటీ ఎక్సైజు ఆఫీసులు మరు కమిషనర్ కార్యాలయం ఎదుట సత్యాగ్రహం జరపాలని నిర్ణయించారు.

కేరళ బియ్యం రేషనింగు యివ్వడ వాగ్దానాన్ని నిర్బంధని కేంద్రం వత్తిడి తెస్తూ జరపబడుతున్న ప్రత్యక్ష కార్యాచరణలో ఇది మొదటి దశ అని కమిటీ ప్రతినిధులు ఒకరు చెప్పారు.

రు 46.92 కోట్లతో ఒరిస్సా 67,68 వార్షిక పథకం

భువనేశ్వర్, జూన్ 4

46.92 కోట్ల రూపాయలతో ఒరిస్సా రాష్ట్రం 1967,68 వార్షిక ప్రణాళికను తయారుచేయాలని అంగీకరించినట్లు అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

గత సంవత్సరం 61 కోట్ల రూపాయలతో వార్షిక ప్రణాళిక తయారుచేశారు.

ప్రణాళికా సంఘానికి, కేంద్ర మంత్రి పర్యాలకు చెందిన ఒక అధికార బృందం, ఒరిస్సా ప్రభుత్వ అధికారులు మూడురోజుల పాటు చర్చలుజరిపి యీ నిర్ణయానికివచ్చారు ఒరిస్సా ప్రభుత్వ అధికారులు చేసిన ప్రతిపాదనలకు అధికార బృందం అంగీకరించింది.

ఈ బృందానికి ప్రణాళికా సంఘ కార్యక్రమ సలహాదారు శ్రీ ఆర్. ఆర్. భోల్ నాయకత్వం వహించాడు.

అమృతసర్, జూన్ 4

మూడు మహాపాల క్రితం దరఖాస్తులు పెట్టుకొన్నా, లాహోర్ సందర్శించడానికి భారత సీక్కు యాత్రికులకు పాకిస్తాన్ యింకా అనుమతి యివ్వలేదు.

లేఖలు

రిటెంచ్‌మెంట్; ఓరియంటల్ స్కూళ్ళు

మహాశయా,

మన ప్రదేశ్ ప్రభుత్వము తన పరిపాలనా నిర్వహణందు పొదుపుచేయు సంకల్పముతో వివిధ రంగములతోపాటు విద్యారంగమునందును ఎవరులను వ్యక్తులను తగ్గించు ప్రయత్నములు చేయుచున్నది. ఉపాధ్యాయులను నెక్కడికి పంపాలి? ఇప్పుడు 25 గురు విద్యార్థులకు తగ్గినే తరగతులు రద్దగుచు. తగు సంఖ్య లేని స్కూళ్లు ఇతరస్కూళ్ళతో కలియుట మొదలగు పద్ధతుల ద్వారా తగ్గించు విధానమండగలదని భావించబడుచున్నది. ఈ చర్య బాలుర విద్యారంగానికి గొడ్డలిపెట్టు వంటిది. విద్యావేత్తల భావన కలదు. విద్యారంగము నుండియే ఇతర రంగములకు విద్యావంతులగు వ్యక్తులు (వార్య నిర్వాహకులు) నిర్మాణమగుచుండునని యిందరికిని తెలిసిన విషయము గదా! ఈ విషయమున ప్రభుత్వము సహృదయతతో, యాత్మవిశ్వాసితోను వ్యవహరించవలసిన సమయమిదియే కాదు?

రాష్ట్రమున ప్రస్తుత నెపన్ స్కూళ్లగా అమ్మబడుచున్న ఓరియంటల్ విద్యాసంస్థలను రిట్రెంచిమెంట్ అనుట కానాదనియు, చేయరాదనియు, ప్రభుత్వమును కోరుచున్నాను. కారణమేమనగా ప్రభుత్వము సంస్కృత ప్రచార పోషణలకు బహుముఖంగా ప్రయత్నములు చేయుచున్నది. అధికముగా విద్యార్థులను సంస్కృతమునకు నాకర్షించుటకు ఉపకార వేతనములను, ఉచిత భోజనాది సౌకర్యములను కల్పించుచున్నను తత్ప్రాహపంతులను విద్యార్థులు అల్పసంఖ్యలోనే సంస్కృత సంస్థలందు ప్రవేశించి చదువుచుండుట జరుగుచున్నది. ప్రస్తుతము విద్యార్థులసంఖ్యా మూలకమయిన తగ్గింపు విధానము ఓరియంటల్ సంస్థలలో అమలు జరిగినేనే యీ స్కూళ్ళు నామమాత్రమునైనా నిల్వజాలవనియు, మొదటికే మోసము సంభవింపగలదనియు నిశ్చయముగా దెప్పవచ్చును. ఓరియంటల్ సంస్థలయందు ప్రభుత్వముపాధారణ (జనరల్) తరగతులకు అనుమతినిచ్చుట చేతనే ఓరియంటల్ సంస్థలయందు కొంత సజీవము జరిగినది. ఇక దీనిచే నసిపూర్తిగా నంతరానము చెందగలదని యూహించవచ్చును, మరియు ఆంధ్ర భాషాభాష్ట వికాసమునకు మూలమయిన సంస్కృతమునకును, ఇటు ఆంధ్ర భాషకు నిదివజ్రవాతము కాగలదనిదృఢముగా చెప్పవచ్చును. మరియు ఓరియంటల్ కాలేజీలు మూతపడుటనే గాక ధర్మాదాయ (దేవాదాయ). వైద్య, సమాచార, న్యాయ మొదలగు శాఖలకు పూర్తి సహకారము కూర్చగల వ్యక్తులు (నిర్వాహకులు) దుర్భరము కాగలదని నమ్ముచున్నాను. కాన ఈ తగ్గింపు విధానము విద్యారంగమున ప్రవేశపెట్టరాదని నిశేషించి ఓరియంటల్ సంస్థలలో యథరాం పనికిరాదని ప్రభుత్వమును ప్రార్థించుచున్నాను

ఇతర స్కూళ్ళవలె ఓరియంటల్ స్కూళ్ళు సామాన్యముగా నగరమున ఒకటి కంటె నెక్కువనుండవు. అందలి లోయత పారములు విద్యార్థులకు నితర స్కూళ్ళకు ప్రవేశమున్నట్లు హైయర్ పారములవారికి లేదు కాన (1) ఈ రిటెంచ్‌మెంట్ ఓరియంటల్ స్కూళ్ళకు వానికరమగుటచే దానినమలు చేయవాదనియు (2) ప్రస్తుత విద్యాసంస్థలలో నల్ప సంఖ్యతో గల తరగతులకు ననుమతి నీయవలెననియు. (3) ఓరియంటల్ తరగతులలో పాటు సాధారణ తరగతులకు ననుమతి నీయవాదనియు (4) ఓరియంటల్ సంస్థల గ్రాంటులు తగ్గించు చేయరాదనీయు ప్రభుత్వమును ప్రార్థించుచున్నాను. (5) దీనిని యాధారముగ తీసికొని ఉపాధ్యాయులను అసౌకర్యములకు గురిచేయరాదని విద్యాలయ కార్య నిర్వాహకులను సహకరించ ఉపాధ్యాయ యనుయస్. సి. లను ప్రార్థించుచున్నాను.

ఇట్లు
సి. వి. నరసింహా పాత్రులు, కార్యదర్శి
ఆ. ప్ర. ప్రశిక్షిత సంస్కృత
పండిత పరిషత్, గుంటూరు

మున్సిపల్ ఎన్నికలు, వార్డులు

మహాశయా!

1965 జూలైలో మున్సిపల్ వార్డులు పునర్విభజించబడి ఆ సంవత్సరం సెప్టెంబరులో ఎన్నికలు జరిపించటానికి అన్ని సన్నాహాలు పూర్తి చేసి, నామినేషనులు కూడా స్వీకరించాం. కాని అప్పుడు అకస్మాత్తుగా దేశం ఎదుర్కొనవలసి వచ్చిన గడ్డు స్థితి దృష్ట్యా విధిలేక ఎన్నికలు వాయిదా వేశాయి. అయినప్పటికి అప్పటి వార్డులు ప్రకారం ఎన్నికలు జరిపించడం సముచితం కాని యిప్పుడు క్రొత్తగా వార్డులను పునర్విభజించాలన్నివతిపాదించటం కొన్ని ఆపోహలకు దారితీసినట్లు కాగలదు కావున ప్రభుత్వము తన ప్రతిపాదనను పునరాలోచించాలని కోరుచున్నాను.

ఇట్లు,
ప్రగడ కోటయ్య, ఎం ఎల్. ఏ
చీరాల

టీచర్లకు జీతాలు అందని పరిస్థితి

మహాశయా,

కడప జిల్లాలోని పోరుమామిళ్ళ పురి పెంచుల మొదలగు యేడు పంచాయితీ సమితులకు, జిల్లా విద్యాశాఖాధికారిగారు అలాట్ చేసిన టీచింగ్ గ్రాంటులు అడ్జెస్టు కానందున టీచరుకు జీతాలు లేక యాతన పడినారు. జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘము: సమితి సంఘాల ఆందోళన చేయగా, హైదరాబాదులో వుండిన శ్రీ విజయరామరాజు గారు (ఎం. ఎల్. సి.) ఆయా అధికారులతో సంప్రదించగా, మొదట క్యాటగ్రాంటు ముందుగా విడుదల చేయుటకు వీలగా ప్రభుత్వం నిధులను డి ఇ ఓ. లకు పంపింది. ఇది నరకే జనరల్ పంపుసుండి ఖర్చు పెట్టుటవలన జనరల్ పంపుకూడా ఏమీ మిగలనట్లు తెలుస్తున్నది. అందువల్ల మే నెల జీతాలు జూన్ మొదటి వారంలో ఇప్పుటకు ఈ సమితులన్నీ ఆర్థిక ప్రకటిస్తున్నవి. పోరుమామిళ్ళ గ్రామంలో ఏప్రిల్‌నెల జీతాలు యివ్వలేదు, డి. ఇ ఓ. గారు అలాట్ మెంటు నివ్వాలని విద్యాశాఖ డైరెక్టరుకు వ్రాసినట్లు అది యింకా రానట్లు తెలుస్తున్నది. ఈ అలాట్ మెంటు డి. ఇ ఓ గారికి వస్తే తప్ప సమితులకు సంబంధం చేయడానికి డి ఇ. ఓ. కి అవకాశం వుండదు. అంతవరకు టీచర్లకు జీతాలు లభ్యంకావు. కాన ప్రభుత్వము విద్యాశాఖ డైరెక్టరును డి ఇ. ఓ కోరినమేరకు నిధులను వెంటనే విడుదలచేసి ఏప్రిల్, మే నెల జీతాలు టీచర్లకు అందించుటకు సత్వర చర్యలు తీసుకోవాలని అర్థించుచున్నాను.

ఇట్లు,
యస్ సుబ్బరాయుడు,
ఉపాధ్యాయులు,
జిల్లాప్రాథమికోపాధ్యాయ సంఘం.

సజీరియా కార్మికునికి గాయ్యిటీ పంపకం

నెల్లూరు జూన్ 5

నెల్లూరు నగరంలో ప్రెస్సులో పని చేయుచుండెడుకు శ్రీయస్. వెంకటేశ్వర్లు యీ మధ్య చనిపోయాడు. ఆకర్మచారికు మెనేజిమెంటు గ్రాట్యుటీ యివ్వవలసివస్తుంది 1963 జూన్ మాసములో సర్వీసు జరిగినప్పుడు పై వెంకటేశ్వర్లు కుటుంబానికి గ్రాట్యుటీ యివ్వేందుకు నక్కిరిగా మేనేజిమెంటు అంగీకరించి అప్పటినుండి హయిదాబాదు వేస్టావచ్చి ఎవరకు ఎంతోజూసి శ్రీ వెంకటేశ్వర్లు భార్యకు గ్రాట్యుటీ కట్టు క్రింద రు 310/. యిచ్చేవారు, ఆమె నెల్లూరుజిల్లా మోహాదు లేబరు యూనియన్‌కు రు 20/-లు విరాళంగా యిచ్చింది. (వి. వి.)

తిరువనంతపురం, జూన్ 5

పదివేల టన్నుల బియ్యంతో కాయిలాండ్‌నుండి బయలుదేరిన ఓడ కొచ్చిన్ రేవును ఈ నెల పదవ తారీఖు చేరగలదని అధికారులు తెలియజేస్తున్నారు.

వారాలు ప్రత్యేక రైళ్ళలో ఆంధ్రనుండి బయలుదేరిన 3,600 టన్నుల బియ్యం నిన్న కేరళకు చేరుకున్నాయి.

బ్యాంకుకు 5 500 టన్నుల బియ్యంతో ఒక ఓడ నిన్న ఇక్కడ రేవుకుచేరుకుంది.

గయ విమానాశ్రయంలో రాష్ట్రపతి పత్రికా గోష్ఠి

యాపించడం మానుకొని తదితర కృషితో ప్రత్యేకంగా వచ్చే బడ్జెట్ సంబంధ ఉత్పత్తి చేసేందుకు ఉద్యమించవలసిందిగా, బీహార్ ప్రజలకు రాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ విజ్ఞప్తి చేశారు.

గయ విమానాశ్రయంలో అయన పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ యెల్లకాలం మాపించడమనీ, కనుక మహాయక సమయం యెల్లప్పుడూ నిర్వహించవలసిన సలహా యివ్వడం మంచిది వారని ఆయన అన్నారు

ట్రేడ్ యూనియన్ సంఘాలద్వారా అమెరికన్ గూఢచారిసంస్థకుట్రలు

అమెరికన్ గూఢచారి సంస్థ అయిన సి. ఐ. ఎ. కొన్ని అమెరికన్ ట్రేడ్ యూనియన్ సంస్థలలో పాతుకు పోయినంతగా మరెందులోనూ లేదు. ఎ. ఎఫ్. ఎల

పశ్చిమాసియాలో పెద్ద ఎత్తున ఆకాశ-భూతల యుద్ధం

ఇజ్రాయిల్‌చే యుద్ధవిస్తరణ

భద్రతా సంఘానికి ఉథాంట్ నివేదిక

న్యూయార్క్, జూన్ 5

పశ్చిమాసియాలో తీవ్ర సైనిక చర్యలు ప్రారంభం అయినవని, భూమ్యాకాశ రంగాలలో విడి కేంద్రాలలో యుద్ధం ప్రచండమయిందని ఐరాస కార్యదర్శి ఉథాంట్ ఈ రోజు భద్రతా సంఘం అత్యవసర సమావేశానికి నివేదించారు.

పశ్చిమాసియాలో పరిస్థితి తీవ్రమైనదనీ, ఇజ్రాయిల్ పూనుకుంటున్నదని ఉథాంట్ తెలిపారు.

ఐ. రా. స. శాంతి పరిశీలనా బృందం తటస్థ ప్రదేశాలలో ఇజ్రాయిల్ దాడులు చేశాయని చెప్పారు.

కైరో, సిరియా, జోర్డాన్ ప్రాంతాలపై దాడికి వచ్చిన 86 ఇజ్రాయిల్ విమానాలను మొదటి ఎదురుదెబ్బలో ఈజిప్టు విమాన విధ్వంసక శకటములు నేలకూల్చినట్లు కైరో రేడియో ప్రకటించింది. ఇజ్రాయిల్ కాల్పులాలూపారా ఈజిప్టుపై దాడికి ఉపక్రమించాయి

మధిరలో గాడ్పుల పరు ఇద్దరి మృతి

ఖమ్మం జూన్ 6

మధిరలో గత వారంరోజుల నుంచి వీస్తున్న తీవ్రమైన వడగాడ్పులకు ఇద్దరు మరణించారు.

మిలటరీ ఇంజనీరు సర్వీసెస్

బ్రాంచి రిక్రూటింగ్ ఆఫీసు (ఇంటర్వ్యూ) విశాఖపట్నం Jcolor ఆఫీసర్లకు పనులు కలుగచేయుటకు కమీషన్డ్ పద్ధతిన ఇంజనీర్స్, మడ్రాస్, సికింద్రాబాద్ వారిచే 15.7.1967 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. వస్తేషనుల వయస్సు 1.20 అడుగుల తదుపరి ఎత్తుగలవారు 7.6.1966 నాటి ఇండియన్ గ్రేడ్ జర్నల్ చూడండి

—Davp-683 132) / 67.

ప్రకటన

నాకున్న వెంకటరత్నమ్మ, మూడు సంవత్సరముల వయస్సుగల నా మనుమరాలితోనూ, యింట్లోవున్న పెయిడాస్థాయలు విడువగల నగలు తీసుకొని నాకు తెలియకుండా, నెల రోజులక్రితం ఎక్కడికో వెళ్ళిపోయినది. ఆమెను నాకు ఎలాంటి సంబంధములేదు. నా ఆస్తిలో ఆమెకు ఎలాంటి హక్కు లేదనియు యిందుమూలముగా తెలియపరుచున్నాను.

డిబ్బారి రామయ్య,
ఉప్పలపాడు
సదిర తాలూకా ఖమ్మం జిల్లా

ఫ్రీ స్టయిల్ కుస్తీలు పోటీలు :

సెయింట్ జలాల్ పై దారాసింగ్ విజయం

హైదరాబాద్, జూన్ 6

ఇక్కడి ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఫ్రీస్టయిల్ కుస్తీ పోటీలో నిన్నటితో అనగా జరిగిన నాలుగవ రౌండ్‌లో ప్రపంచ మల్లయోధుడు మనిషిగా పేరొందిన సెయింట్ జలాల్ పై ప్రముఖ మల్లయోధుడు దారాసింగ్ పదవ విజయం సాధించాడు.

జనాన్ ఎటిన్ వోల్ఫ్‌గ్రాబ్" అనుకుంటి తప్పుచేశానని 25 వేల ప్రేక్షకులు ఆశ్చర్యానికి చేశాడు

మూడవ రౌండు పోటీలో ఆకస్మికంగా మైగ్రేన్ అని ఓడించాడు.

అయిదవ రౌండ్‌లో బల్గాయిను చెందిన ఇంగిన్ బర్ 'బాక్ బోన్ బ్రోకర్' అనబడుతో జాన్ సింగ్‌ను ఓడించాడు

లాంక్ షైర్, భారత్ ల మధ్య ఆట డ్రా

కౌంట్ బోర్ జూన్ 6

లాంక్ షైర్ భారత్‌లమధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలో మూడవ రోజున ఆట డ్రా అయింది

బౌలర్ జట్టు ఒక వికెట్ నష్టానికి 91 పరుగులు తీసింది లాంక్ షైర్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్ల నష్టానికి 186 పరుగులు తీసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు.

స్కోరు వివరాలు.

లాంక్ షైర్. (మొదటి ఇన్నింగ్స్) 197 పరుగులు

భారత్ జట్టు. (మొదటి ఇన్నింగ్స్) రెండు వికెట్లు 37 పరుగులు.

లాంక్ షైర్ (రెండవ ఇన్నింగ్స్) 8 వికెట్లు 186 పరుగులు

భారత జట్టు 1 వికెట్టు 33 పరుగులు

ఆట డ్రా అయింది

మొదటి టెస్ట్ మ్యాచ్ పై పటౌడి విశ్వాసం

న్యూఢిల్లీ జూన్ 6

ఈ నెల ఇరవయవ తేదీనుంచి, లీడ్స్‌లో జరిగే మొదటి టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు నమ్మదగినంతగా ఆడగలదనే విశ్వాసాన్ని పటౌడి నవాబ్ వ్యక్తపరిచాడు

వర్షంవల్ల కొంచెం ఇబ్బందిపడినా మేము విశ్వాసాన్ని కోల్పోలేదని ఆకాశవాణి విలేకరితో పేర్కొన్నాడు

పుట్ బాల్ పోటీలో తూర్పు బెంగాలు విజయం

కలకత్తా జూన్ 6

ఇక్కడ జరుగుతున్న సీనియర్ డివిజన్ సాక్కర్‌లీగ్ పోటీలలో బాల్ ప్రతీకాపై 2.0 స్కోరు తేడాతో తూర్పు బెంగాలుజట్టు మరో విజయం సాధించింది తూర్పుబెంగాలుకు ఇది బదవ విజయ పరంపర.

రెండు గోల్స్ ఆట రెండవ సగంలో చేయబడ్డాయి మొదటి సగంలో ఎవరూ గోలు చేయలేదు.

ఖమ్మం, విశాఖ జిల్లాలో అగ్ని ప్రమాదాలు 5 గురి మృతి

హైదరాబాద్, జూన్ 5

గత రెండు రోజులుగా ఖమ్మం, విశాఖ జిల్లాలో సంభవించిన అగ్నిప్రమాదాలలో ఐదుగురు దుర్మరణం పాలయినట్లు పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

రాజమండ్రి దగ్గర ఫైర్ ఇంజన్‌కు ప్రమాదం

నలుగురి సిబ్బంది దుర్మరణం

రాజమండ్రి, జూన్ 6

పెద్దాపురం నుంచి సీతానగరం వెళుతున్న ఒక ఫైర్ ఇంజన్‌కు పిన్న ప్రమాదం సంభవించి డ్రైవర్‌తోసహా నలుగురు సిబ్బంది దుర్మరణం పాలయ్యారు

ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో వున్న రాజానగరంలో ఈ దుర్ఘటన జరిగింది వివరాలు వాస్తవానా అందలేదు.

కాకినాడలో నిప్పులు చెరిగే ఎండలు

కాకినాడ జూన్ 6

నమ్మదానికి సమయంలో వున్న కాకినాడ పట్టణంలోకూడా ప్రచండ ఎండలు విపరీతంగా వున్నాయి. సముద్రంమీదనుంచి వచ్చే చల్లని గాలులకు అలవాటుపడ్డ కాకినాడ ప్రజానీకం, గాడ్పులవల్ల ఒక వారం నుంచి గత మండెన్నడూ అనుభవించని విధంగా దుర్భరజీవితం గడుపుతోంది.

గత రాత్రి ఇక్కడ రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 116 డిగ్రీల ఫారన్‌హీట్.

లోక్ సభకు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

షిల్లాంగ్, జూన్ 4

జంబా పార్లమెంటరీ నియోజకవర్గంనుండి లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నిక్కమ్ జండ్ మహాజన్ ఎన్నికయ్యారు. ఇక్కడ మ్యాన్సిడ్ అభ్యర్థి గూడా పోటీచేశాడు

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ ఆందోళనాకారుల

శ్రీ నంబూద్రిపాద్ విమర్శ

తిరువనంతపురం, జూన్ 5

కేరళలో రేషనింగ్ వ్యవస్థకు విఘాతం కల్గుతుందా బియ్యాన్ని సరఫరా చేస్తామని వాగ్దానం చేసిన కేంద్ర ప్రభుత్వం తన వాగ్దానం నిలబెట్టుకోలేకపోతే రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనకారులను ప్రారంభించడానికి తయారవుతున్నారని ప్రస్తుత కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు

'మీకు తెలిసి మీ అనుమతితోనే రాష్ట్రంలోని కాంగ్రెసువాదులు ఆందోళన ప్రారంభిస్తున్నారా మీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా ఆందోళన సాగించబోతున్నారా అని నేను ప్రధానిని బహిరంగంగా ప్రశ్నించవలసి వచ్చు' అని శ్రీ నంబూద్రిపాద్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రానికి అవసరమైన బియ్యాన్ని సరఫరా చేస్తామన్న కేంద్రం తన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోయినందువల్ల రాష్ట్రంలో రేషన్ వ్యవస్థకు విఘాతం కల్గిందని వివరిస్తూ ఈ పరిస్థితుల్లో రాష్ట్ర కాంగ్రెస్‌వాదులు ఆందోళన ప్రారంభించడం కేంద్ర మంత్రివర్గంలోని కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కాంగ్రెసు నాయకులు అని విభజనచేయకోని, కేంద్ర నాయకులు తమ వాగ్దానాలను నిలబెట్టుకోకుండా రాష్ట్రంలో ఆహార పరిస్థితి క్లిష్టతరం చేయగా, రాష్ట్ర నాయకులు ఆ పరిస్థితిని రాజకీయ అవకాశంగా తీసుకొని ఆందోళన ప్రారంభించేందుకు పూనుకోవటం కాదా? అని ఆయన అన్నారు

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి ఓ బావా రాష్ట్ర ఆహార కీర్తపరిస్థితిని బట్టి సంబంధిత ప్రభుత్వం అదుపులో పెట్టలేక పోయిందని విమర్శిస్తూ నిన్న విలేకరులతో చేసిన ప్రకటనకు సమాధానంగా శ్రీ నంబూద్రిపాద్ నేడు ఎత్తిన ప్రకటన చేశారు.

నెలకు 70 వేలనుండి 75 వేల టన్నుల రాష్ట్రానికి బియ్యాన్ని సరఫరా చేయగలనని కేంద్రం హామీ ఇచ్చిందని వాస్తవానికి ఏప్రిల్, మే రెండు మాసాలకు కలిసి 82 వేల 848 టన్నులను మాత్రమే సరఫరా చేసిందని తెల్పారు. ఈ ధాన్యాన్ని మాత్రమే రేషన్‌గా ఇచ్చివున్నట్లయితే ప్రజలకు సగం రేషన్‌కన్నా ఎక్కువ వచ్చివుండేదికాదని. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కూడా కలిపి ఇంకా ఎక్కువ రేషన్ ఇవ్వాలని ఆయన తెల్పారు.

ధాన్య సేకరణ పూర్తి అయిందని తిరిగి సంబంధపడ్డేంతవరకు ధాన్య సేకరణ వుండదని, రాయలసీమ సాంప్రదాయకంగా గడ్డు మాసాలని. ఈ మాసాలలో కేంద్రం మామూలుగా అదనంగా బియ్యాన్ని సరఫరాచేస్తూ వుండేదని ఈసారి కేంద్రం తన వాగ్దానాన్ని నిలబెట్టుకోకపోతే రాష్ట్రంలో తీవ్ర పరిణామాలు సంభవించవచ్చునని ఆయన హెచ్చరించారు.

తమిళనాడులో బస్సుల జాతీయకరణ జరిగితీరుతుంది

రాష్ట్ర మంత్రి స్పష్టీకరణ

మద్రాసు, జూన్ 6

తమిళనాడులో బస్సురవాణాను తప్పకుండా జాతీయం చేస్తామని, ఈ సమస్యపై నిర్ణయం గైకొన్న అనంతరం జాతీయకరణ కార్యక్రమాన్ని దశలవారీగా అమలు జరుపుతామని తమిళనాడు పర్యాటక మంత్రి శ్రీ ఎం కరుణానిధి నేడిక్కడ స్పష్టం చేశారు

హైకోర్టుకు సమీపంలో లాంగ్‌డిస్టెన్స్ ఎక్స్‌ప్రెస్ బస్సులకుగాను ఏర్పాటు చేసిన బస్‌స్టాండ్‌కు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ కరుణానిధి పై విషయాన్ని స్పష్టీకరించారు

జాతీయకరణవల్ల నష్టం వస్తుందని కొంతమంది వెల్లడించే అనుమానాలు అర్థరహితమని ఆయన అన్నారు.

బీహారులో శాశ్వత కరువు నివారణ చర్యలకు సూచన

రాష్ట్రపతిచే

పాట్నా జూన్ 6

బీహారులో నీటిపారుదల, సంపదిత నాశకాలు కల్పించడానికి శాశ్వత చర్యలు గైకొనవలసిందిగా రాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ బీహారు ప్రభుత్వ ఉన్నతాధికారులకు, విధాన సంస్థల అధినేతలకు సూచించారు.

బీహారులోని పలమూరు, గయా జిల్లాలలో రెండు రోజులపాటు దుర్భిక్ష ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు

ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరమైనవని డా. హుస్సేన్ తెలియజేశారు. చరిత్రలో ఇటువంటి పరిస్థితి మరొకసారి జరగకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు.

సకాలంలో విత్తనాలు ఉత్పత్తిచేసే విషయంలో కూడా ప్రభుత్వం తగు శ్రద్ధ వహించాలని కూడా రాష్ట్రపతి సూచించారు.

ఆహారధాన్యాల సరఫరా

సంతృప్తికరంగా యత్నాలు

న్యూఢిల్లీ జూన్ 6

రాష్ట్ర మంత్రివర్గం నేడిక్కడ సమావేశం జరిగినట్లు ఆహారమంత్రి ఖిల్లీ కార్యదర్శి శ్రీ బి. డి. పాండే గా శాకీర్ హుస్సేన్‌కు తెలియజేశారు ఆహారధాన్యాల విషయంలో కేంద్రం తగినమేరకు తోడ్పడాలని ఆయన రాష్ట్రపతిని అభ్యర్థించారు.

బ్రిటిష్ అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రలు

(2 వ పేజీ తరువాయి)

కుట్రలున్నాయి. కాని ఈ కుట్రను కనిపెట్టిన నాజర్ దానిని మొగ్గలోనే తుంచివేయడానికి అటు ఇజ్రాయిల్ సరిహద్దులకి సైన్యాలను ఇటు అకాబా సింధుశాఖ మూసివేయడానికి దారుణ మంపి పట్టిన దేశాల సామ్రాజ్యవాదులకు చెంపపెట్టుపెట్టాడు సిరియా ఇజ్రాయిల్ సరిహద్దుల్లో మోహరించి ఉన్న ఇజ్రాయిల్ దళాలను మరల్చడానికి అటు సినాయ్ ప్రాంతానికి అకాబా సింధుశాఖకు ఉన్నాల ప్రాంతానికు హక్కుగాను

నాజర్ ప్రవర్తించిన దారుణతో పట్టిన రాష్ట్రాలు, ఇజ్రాయిల్ అరబ్ దేశాలలోని సామ్రాజ్యవాద అనుచరులు దిగ్భ్రాంతి చెందారు.

అమెరికాకు శృంగభంగం

బక్క అరబ్ రిపబ్లిక్‌లో అమెరికా రాయబారి రిచర్డ్‌లోలే పై 23వ తేదీన బక్కఅరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రిని కలుసుకొని ఐ.రా.సి బలగాలను సరిహద్దు ప్రాంతంలోనే ఉండ నివ్వాలనీ అకాబా సింధుశాఖలో ఇజ్రాయిల్ దారుకు అడ్డంకు కల్గించరాదనీ ఆ విషయం గా కల్గించు తాపని బోమ్ యిచ్చేంత వరకు మామ.ఎస్.షేక్ ఈజిప్టుకు వెళ్ళరాదనీ నినాయిలోని బక్క అరబ్‌రిపబ్లిక్ సైన్యాలను వెనక్కు పంపించాలని డిమాండ్ చేశారు. బక్కఅరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి రియాద్ ఇవంతా విన్న తరువాత "బక్కఅరబ్ రిపబ్లిక్ ఇవి తాకిపోవా' అని ఒక్క ప్రశ్నవేశా

అమెరికా రాయబారి కంగుతిని 'అబ్బెబ్బె అదేమీ లేదు' అన్నాడు.

అయితే యిక మీకు ఏ ఇబ్బందులు చేస్తున్నారా? అని అడిగిన మీదట లేదు లేదు ఊరికే మనసులో మనమాట' అని సర్దుకుని

అందుమీదట బక్క అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి 'నమ్మకం ఉన్నవారికో మనలో మనమాట కాని దురదృష్టవశాత్తు మీ మీకు అటి నమ్మకాలు లేవు అందుచేత మామీద మీరు ఆంక్షలు ఏర్పరుచుకున్నారు.

అఖిల అరబ్ కార్మిక సమాఖ్య సమావేశంలో అధ్యక్షుడు నాజర్ మాట్లాడుతూ మే 26 వ తేదీన అమెరికాకు ఘాటైన సమాధానం చెప్పాడు" ఆకాబాయిద మా సార్వభౌమాధికారం కొనసాగి తీరుతుంది తిరాన్ సింధు శాఖలోని ఇజ్రాయిల్ నౌకలను రానివ్వడం 1956 లో దౌర్జన్యంగా ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది అదుగా క్రమణను యిప్పుడు మేము త్రిప్పికొట్టి 1956 పూర్వపు పరిస్థితిని నెలకొల్పాము అప్పుడు అకాబా సింధు శాఖలో పోయే నౌకలను కూడా ఈజిప్టు తనిఖీ చేసే అధికారం కల్గివుంది ఈ హక్కులను మావద్ద ఎవరూ గుర్తించింది అందుచేత అమెరికా అభ్యంతరాలు అంతరాతీయ న్యాయ సూత్రానికి అనుగుణంగా లేవు సిరియామీద దాడి చేస్తానని ఇజ్రాయిల్ బెదిరించితే నోరు మెదపని ఇంగ్లండు, అమెరికాలు, అకాబాలో మేము రక్షణ చర్యలు తీసుకుంటే ఎందుకు ఉలికి పడతాయి? అని నాజర్ ప్రశ్నించాడు.

అరబ్ దేశాల ప్రజలకు సోవియట్ అండదండలు

ఇజ్రాయిల్‌ను ముందు పెట్టుకొని పశ్చిమదేశాలో అరబ్ జాతీయోద్యమాన్ని నాశనంచేసి, మూడు కంపెనీలద్వారా తమ దోపిడీ కొనసాగించుకోడానికి సామ్రాజ్యవాదులు వేస్తున్న ఎత్తుగడలను సోవియట్ యూనియన్ కనిపెడుతునేఉంది, 1956 లో ఈజిప్టు పై బ్రిటిష్ దాడిచేసినపుడు "వెంటనే దాడి నిలుపుదల చేయకపోతే "ఖబర్దార్" అని బెదిరించి సామ్రాజ్యవాదులు రోకముడి చేట్లు చేసింది. ఇప్పుడుకూడా సోవియట్ తన నౌకాదళాన్ని నల్లసముద్రం ద్వారా మధ్యధరా సముద్రంలో కి తరలించి అరబ్ రాజ్యాలపై బ్రిటిష్ అమెరికా సామ్రాజ్యవాదులు చేయిపేస్తే జాగ్రత్త అని హెచ్చరించింది. దానితో బ్రిటిష్ అమెరికా యుద్ధోన్మాదులు తాము ఈ యుద్ధంలో తటస్థంగా ఉంటామని ప్రకటించు కోవలసి వచ్చింది.

అయినప్పటికీ ఇజ్రాయిల్‌కు ఈ రెండు సామ్రాజ్యవాద దేశాలు పూర్తిగా అండగా నిలబడి పరోక్షంగా అన్ని సహాయాలు చేస్తున్నాయి. ఇజ్రాయిల్‌పై అరబ్ దేశాల విమానదాడులు జరుగకుండా రక్షణ కల్పిస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

ఏప్రతేదీన ఇజ్రాయిల్, బక్కఅరబ్ రిపబ్లిక్ పై దాడి ప్రారంభించగానే లెబనాన్ జోర్డాన్ ఇరాక్, యెమన్, సౌదీ అరేబియా, కువాయత్ మొదలైన అరబ్ దేశాలన్నీ ఒక్కటాటిమీద నిలబడి ఇజ్రాయిల్ పైయుద్ధం ప్రకటించాయి. తమ సైనిక వైమానిక బలగాలను యుద్ధరంగంలోకి దిగకించాయి.

బక్కఅరబ్ రిపబ్లిక్ ఈనాడు ఒంటరిగా లేదు. ఆసియా - ఆఫ్రికా దేశాలు, సోషల్విస్ట్ దేశాలు, పెట్టుబడిదారీ దేశాలలోని శ్రామిక ప్రజలు బక్కఅరబ్ రిపబ్లిక్ పక్షాన ఉన్నాయి. అంగోలా అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇజ్రాయిల్ ఎక్కిన రంగంలోకి దిగినట్లు పశ్చిమదేశాల రంగంలోకి దిగకుండా సామ్రాజ్యవాదులు తమ అంతిమ పరాజయాన్ని తెచ్చుకోవలసి వస్తే ఆఫ్రికా ఆసియా రంగంలో జోక్యం చేసుకోగలరు.

లోటు బడ్జెట్ పై రాష్ట్ర మంత్రివర్గం చర్చ

హైదరాబాద్ జూన్ 6

రాష్ట్ర మంత్రివర్గం నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సమావేశమై 2 కోట్ల రూపాయల లోటుగల 1967 68 వార్షిక బడ్జెట్ పై నాలుగు గంటలపాటు చర్చ జరిగింది.

అందాన్ని ఆనందించడంవేరు. ఆనందింపచేయడం వేరు. ప్రకృతి శోభను పరవశించడంవేరు. పరవశింపచేయడంవేరు. పెలుసుకడలతో పెండితెరకు శోభ కూర్చడమే భాయాగ్రాహకుని పని. కంటికి యింపైన వృక్షాలను కమనీయంగా రూపొందించడానికి కావలసిన హంగులు లభించినపుడు చిత్రకారుని కుంచెలాగే మాకెమారామెన్ తెన్ను ఉపయోగిస్తాడు. శేఖర్ ఫిలింస్ కారి భూమావిజయం లాగ శల్యం అనంతం. ఈచిత్రదర్శకుడికి, నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు మంచి అభిరుచులుండడంతో కళాదర్శకుని భావస్పష్టికి పూర్తిసౌన్యాయం కలుగునేలా చిత్రీకరించాము. ఎన్నిసెట్లో వున్నయీచిత్రం ఆంధ్ర ప్రేక్షకులకు ఆనందాన్ని కలుగజేయగలదని ఆశిస్తున్నాం. నర్మచిత్ర నిర్మాణంలాగేయీచిత్రం తెరకెనవదించబడడం ఒక ప్రత్యేకత మీ ఆనందమే మా అభిమతం.

కె.యస్.ప్రసాద్.

ముఖ్య కేంద్రములలో 10 నుండి విడుదల



విటమిన్లతో కూడిన నవీన టి. డి. ప్లస్ పశుగ్రాసం కోసం అడగండి

ఎక్కువ పాలు కోసం కూడిన "మోమిల్" మాత్రమతో చేయబడినది

* మీ పశువులు ఎక్కువ పాలు. * మీకు ఎక్కువ ధన లాభం
* మీ జంతువులకు మంచి ఆరోగ్యం మీ సమీప టి. డి. వ్యాపారిని అడగండి.

ది ఈస్ట్ ఏషియాటిక్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-1

డిస్ట్రిబ్యూటర్స్ కర్నూలు కృష్ణ, గుంటూరు నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాలు, మరియు హైదరాబాద్ నగరమునకు

శ్రీ మధు ట్రేడింగ్ కంపెనీ, భవన్నారాయణ వీధి, విజయవాడ - 1.

ఓంకార్ భవన్, నెహ్రూ రోడ్, బాలీగూడా, హైదరాబాద్.

హైదరాబాద్ నగరమునకు మాత్రం వాసం సుబ్బయ్య అండ్ సన్స్, ఖుల్తాయ్‌గంజ్ హైదరాబాద్

నిజామసంస్థానం, శ్రీకాకుళం, బస్తీ, వరంగల్ జిల్లాలకు తారా ఏజన్సీస్

గోదావరి రామచంద్రరావు వీధి బ్రాడ్‌పేట్, విజయవాడ - 2

నీరియా కాక్స్ నటరాజ గురవయ్య, కమీషన్ మర్చంట్స్, తెనాలి.

"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ మహాధినేత, మహామహోపాధ్యాయులు సోవియట్ రాజ్య నిర్మాత రచించిన ఈ మౌలిక గ్రంథం ఆ రోజుల్లో అనేకమంది కమ్యూనిస్టులను పట్టుకుపీడిస్తున్న అతివాద, ఒంటెత్తు దుస్సాహసిక ధోరణులను అతి నిశితంగా దుయ్యబట్టింది మార్క్సిజం స్ఫూర్తిని, ఎత్తుగడలను అది బహు ఎక్కువగా విపరిస్తున్నది వర్తమాన వాస్తవిక ప్రాధాన్యం కలిగిన గ్రంథం అది

పేజీలు 160, వెల రు 0-60

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్-సుల్తాన్‌బజార్-హైదరాబాదు

ADMARK

మార్కాపురం మున్సిపాలిటీ

టెండరు నోటీసు

మార్కాపురం మున్సిపాలిటీలో ఈ దిగువన పొందుపరిచిన పనులకు సీలువేసిన టెండర్లు 20.6.67 సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును అదేరోజు 4½ గంటలకు తెరువబడును టెండరు ఫారములు డబ్బు చెల్లించి 20.6.67 సాయంత్రము 3 గంటల వరకు పొందవచ్చును ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో పొందవచ్చును.

	పని వివరము	ఎస్టిమేటు	డిపాజిట్	ఫారము ఖరీదు
(1)	పోస్టాఫీసు ఎదురుగా వున్న రోడ్డును మెటలు చేయుట	1000.00	50.00	1.00
(2)	సైన్యా బ్యాంకుకు ఎదురుగావున్న రోడ్డును మెటలు చేయుట	800.00	40 00	1.00
(3)	డా॥ గోవిందరాజులు ఇంటి ప్రక్కనున్న రోడ్డును మెటలు చేయుట	1000.00	50 00	1.00
(4)	వాణి సైన్యా బ్యాంకు బిల్డింగు ముందుగావున్న రోడ్డుకు మెటలు చేయుట	1500 00	75.00	1.00
(5)	మార్కెట్టులోని చిల్లర దుకాణములకు కిటకిటలాడ వరచుట	1400 00	70.00	1.00

(సం) యస్ యమ్ అహమ్మద్,
కార్యదర్శి.

మండుటెండల్లో మాడుతున్న విజయవాడ ప్రజానీకం

నెలరోజులుగా ఆపరేషన్లు నిలిచిపోయిన ప్రభుత్వ ఆస్పత్రి

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, జూన్ 6

గత వారం రోజులుగా 120.121 డిగ్రీల వేడితో మలమలమాడుతున్న మండుటెండల్లో వడగాడ్పుల మధ్య విజయవాడ ప్రజానీకం పరిస్థితి దుర్భరంగా వున్నది

తమ చంటిబిడ్డలను ఎండవేడిమి, వడగాల్పులనుంచి కాపాడుకొనడంకొరకు యమయాతనలు పడుతున్నారు కొద్దో గొప్పో డబ్బున్నవారు గుల్‌కోజ్ నీళ్ళు, కమరావు నీళ్ళు ఎట్టింటి చంటిబిడ్డలను రక్షించుకుంటున్నారు. కనీసం అమ్మానానికి కూడ నోచుకోవడానికి అవకాశంలేని పేద ప్రజానీకం కుటుంబాలలోని చంటి బిడ్డల పరిస్థితి కడు దుర్భరంగానున్నది

గత నెలరోజులుగా విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్లను నిలిపివేశారు అత్యవసరమైన ఆపరేషను ఉంటే, ఆపరేషన్‌గదిలో చల్లగా నీరుపోసి దానిలో నుంచుగొడ్డుమ వేయడంద్వారా ఆగదిని చల్లబరిచి అత్యవసర ఆపరేషను అప్పుడప్పుడే చేస్తున్నారు.

ఆస్పత్రిలోనివిడకలపై నున్నరోగులుకు వేడిమికి, వడగాల్పులకు తట్టుకోలేక పోతున్నారు

విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎయిర్‌కండిషన్డ్ ఆపరేషన్ థియేటరునిర్మించిన్నప్పటికీ అవసరముందని ఆస్పత్రిఅధికారులు, పురప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది.

3 లక్షల మంది ప్రజానీకం నివసిస్తున్న విజయవాడ పట్టణ ప్రజల సౌకర్యాలను గురించి ప్రభుత్వం, పట్టణంలోని కాంగ్రెస్ నాయకమ్మన్యులు పట్టించుకోక పోవడాన్ని నిరసిస్తున్నారు

విజయవాడ ఎండలు ప్రసిద్ధి చెందినవి అనుమని తెలిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టీపట్టనట్లు కూర్చోవడం సమంజసంకాదు.

కనీసం ఇప్పటికైనా గుర్తించి ప్రభుత్వ ఆస్పత్రిలో ఎయిర్‌కండిషన్ ఆపరేషన్ థియేటరును నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం మంచిది

ప్రభుత్వ ఆస్పత్రిలో మూడిరిగా ప్రైవేటు ఆస్పత్రులలో గూడ ఆపరేషన్లు చేయడంలేదని తెలియవచ్చింది

విజయవాడ ఎండల మీదుగా సిద్ధాన్నం పూట మనుష్య సంచారం అతి స్వల్పంగా ఉంటున్నది ఉదయం ఎదిగంటలప్పటికే యెవరి పనులాలు వారు చేసుకోవడం జరుగుతున్నది. మధ్యాహ్నం 12 గంటల నుండి గంటల వరకు మీదులో ప్రజానీకం ఉండడంలేదు ఎంతో అత్యవసరమైన అవసరాలున్నవారుతప్ప మిగతావారు బజారుకు రావడంలేదు.

రోజువారీ సంపాదించుకుని పొట్టపోసుకునే కార్మికుల పరిస్థితి మరింత దుర్భరంగా ఉంది, జీవన భృతికొరకై మండుటెండల్లో మాడుతూ పనిచేస్తున్నారు. రిక్షా కార్మికులు ముఖంపై వడగాడ్పులు కొడుతున్నా, శరీరం ఎండవేడిమితో మాడుతున్నా వాటిని భరిస్తూ రిక్షా నెమ్మదిగా త్రొక్కుతుంటే ప్రతి మానవుని హృదయం ద్రవించిపోతున్నది.

సాయంత్రానికల్లా ప్రతివాడు కండ్ల మంటలతో బాధపడ తున్నారు. కండ్లలో నిజంగా నిప్పురవ్వలు తిరుగు తున్నాయా అన్నంతగా బాధపడుతున్నారు సాయంత్రానికి ఎండతగ్గినప్పటికీ, వడగాల్పులుమాత్రం అర్ధరాత్రి వరకు అగడంలేదు

పగలంతా ప్రతి ఇంట్లోనూ నీళ్ళు చల్లుకొని, గుడ్డలను తడిచేయడం ద్వారాయేదో కొంతవేడినితగ్గించుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

రాత్రినపయాలలో వడగాల్పులు వీచడం వడగాల్పు అనంతరం గాలి బిగిదీసి ఉక్కబోయడం, తెల్లవారు జామున యెక్కువగాలి రివ్వునతోలడంతో సరిగా నిద్రకూడా పోచుకోలేని పరిస్థితి పట్టణ ప్రజానీకానికి దాపరించింది

గతంలోని వేసవి కాలాలకు, ఈ వేసవి కాలానికి ప్రధాన తేడాయున్నది ఈ వేసవికి చాల ప్రత్యేక ఉన్నది.

గత వారం రోజులనుంచి ప్రతిరోజు 120 డిగ్రీలుగాని 121 డిగ్రీలుగాని నడవనగా ఉండటం ఈ వేసవి ప్రత్యేకత ఈ వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రత 122.5 డిగ్రీలకు చేరుకోవడం ప్రధానమైనఅంశం ఇంతకు ముందెన్నడూ ఇంత ఉష్ణోగ్రతలో విజయవాడపట్టణం ప్రయాణం చేయలేదు.

ఈ ఎండలకు తోడు అగ్నిప్రమాదాలు కూడ ప్రజానీకాన్ని మరింత కలవర పరుస్తున్నాయి.

ఎప్పుడు యే నిమిషాన వర్షాలు పడతాయా అని ప్రజానీకం ఎదురుచూస్తున్నది. ఇటీవల ఒకటి, రెండు రోజులలో వర్షాలు పడే సూచనలు కనిపించగానే ప్రజానీకంలో ఆనందం నిండుకొన్నది. ఆ వర్షాలు పడక ఎండలు మరింతగా విజృంభించేసరికి ప్రజానీకంలో యెక్కడా ఉత్సాహం కన్పించలేదు

ఇదు పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేనంతగా ఉన్నది, రోహిణీకార్తె కేవలం తేదీతో ముగియనున్నది రోహిణి ముగిసిన అనంతరమైనా ఎండలు తగ్గి, వడగాల్పులు, అగ్నిజ్వాలలు, వెనుకబడతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

తమిళనాడులో బస్సుల జాతీయకరణ జరిగితీరుతుంది

రాష్ట్ర మంత్రి స్పష్టీకరణ

మద్రాసు, జూన్ 6

తమిళనాడులో బస్సురవాణాను తప్పకుండా జాతీయం చేస్తామని, ఈ సమస్యపై నిర్ణయం గైకొన్న అనంతరం జాతీయకరణ కార్యక్రమాన్ని దశలవారీగా అమలు జరుపుతామని తమిళనాడు పర్యాటక మంత్రి శ్రీ ఎం కరుణానిధి నేడిక్కడ స్పష్టం చేశారు